తృటిలో తప్పిన పెను ప్రమాదం

పార్కు ప్రహరీ గోడకు ఢీ కొట్టిన నూనె లోడ్ లారీ
అదుపుతప్పి బోల్తా - డ్రైవర్‌కు స్వల్ప గాయాలు - లారీ ధ్వంసం

వికారాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త : అదుపు తప్పి లారీ బోల్తాపడిన సంఘటన వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరి ఘాట్ రోడ్డులో చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఏపీ 05, టీఎ 4588 నెంబరు గల లారీ గోల్డ్రాప్ మంచి నూనె లోడ్ వేసుకుని కాకినాడ నుంచి తాండూరుకు వెళ్తుంది. వికారాబాద్ అనంతగిరి ఘాట్ రోడ్డుకు చేరుకోగానే లారీ బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో ఘాట్ రోడ్డు పక్కన గల అటవీశాఖకు సంబంధించిన ఏకో అర్బన్ పార్కు ప్రహరీ గోడను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, లారీలో ఉన్న మంచి నూనె డబ్బాలు రోడ్డు పాలయ్యాయి. లారీ పూర్తి ధ్వంసమైంది. గాయాలపాలైన డ్రైవర్‌ను 108 వాహనంలో వికారాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కొడంగల్‌లో ఘనంగా సామూహిక యజ్ఞాలు 4

చట్ట ప్రకారమే నిర్మాణాలకు అనుమతులిస్తున్నాం
తప్పు చేసిన వారికి నోటీసులు ఇస్తున్నాం
మేడ్చల్ మున్సిపల్ కమిషనర్

పార్లమెంట్‌లో బిసి రిజర్వేషన్ బిల్లు పెట్టే వరకూ పోరాడతాం

షాద్‌నగర్‌లో కులకలం

షాద్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఎల్లంపల్లి పరువు హత్యపై భగ్గుమన్న ప్రజాసంఘాలు
కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో
హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

షాద్‌నగర్, నవంబర్ 16, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు ఎర్ర చంద్ర శేఖర్ ప్రేమ వివాహం చేసుకున్నాడని అతని సోదరుడు ఎర్ర రాజశేఖర్‌ను కిడ్నాప్ చేసి హత్య చేసి పెట్రోల్ పోసి తగలబెట్టిన వధువు తండ్రి కావలి వెంకటేష్ పాత్రధారులు సూత్రధారులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి వహీద్ రాష్ట్ర పోలీసు ఉన్నత అధికారులను డిమాండ్ చేశారు. ఆదివారం షాద్ నగర్ నియోజక వర్గం ఎల్లంపల్లి గ్రామములో ఎర్ర రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతక్రియలో పాల్గొన్నారు. షాద్ నగర్ చౌరస్తాలో జరిగిన భారీ రాస్తారోకోలో కేవీపీఎస్ కేఎన్ఎస్ సామాజిక సంఘాల కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెల రోజుల క్రిందట ఎర్ర రాజశేఖర్ భవాని ప్రేమించుకుని చట్టబద్ధంగా మేజర్లు కావడంతో వివాహం చేసుకున్నారని దీనిని జీర్ణించుకోలేని వధువు తండ్రి కావలి వెంకటేష్ మొయినాబాద్ పోలీసుల సహాయంతో పోలీస్ స్టేషన్లోని ఎర్ర చంద్రశేఖర్ తండ్రిపై అన్న జగన్ పై దాడి చేశాడని చెప్పారు. ఆరోజు పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని పోలీసులు సైతం కొట్టారని అదే అలుసుగా తీసుకున్న కావలి వెంకటేష్ ఈ కులాంతర వివాహానికి ఎర్ర రాజశేఖర్ పూర్తిగా సహకరించాడనే ఉద్దేశంతో మాటుగాసి మాట్లాడుకుందాం రా అని పిలిచి నవాబుపేట ఏరియాలో విపరీతంగా కొట్టి హత్య చేసి సజీవ దహనం చేయటం మానవ మృగాలుగా క్రూర హత్యకు పాల్పడ్డారని చెప్పారు. రాష్ట్రంలో కుల దురహంకార హత్యలు 142 కు చేరుకున్నాయని పోలీసుల యొక్క నిరక్ష్యం పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించడం వల్ల జరుగుతున్న వరుస కుల దురహంకార హత్యల్లో భాగమేనని చెప్పారు కుల దురహంకారంతో మానవ మృగాలుగా ప్రవర్తిస్తూ నవ యువకులను బలి తీసుకుంటున్నారని చెప్పారు. ఇటీవల కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కోడలునీ మామ హత్య చేయటం, షాద్ నగర్ లో అన్నను హత్య చేయటం దారుణమన్నారు. ఈ కుల దురహంకార హత్యలను రాష్ట్ర ప్రభుత్వం ఉపేక్షిస్తుందన్నారు కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయడం లేదన్నారు. ఈ హత్యలో కేవలం వధువు తండ్రి ఒక్కడే కాదని ఈ హత్య వెనుక అనేకమంది ఉన్నారని చెప్పారు. ఇలాంటి కుల దురహంకారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మరో కుల దుర హంకార హత్య జరగకుండా చట్ట రీత్య చర్యలు తీసుకోవాల

మిగతా 3లో

రూ. కోటి ఎక్స్ గ్రేషియా
దళిత సంఘాల డిమాండ్
ఎల్లంపల్లిలో హతుని కుటుంబానికి పరామర్శల వెల్లువ
పోలీసులు సకాలంలో స్పందిస్తే దారుణం జరిగేది కాదని మండిపాటు

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త : దళితుడు ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో అతని అన్నను దారుణంగా హత్య చేసిన ఉదంతంలో దళిత సంఘాలు భగ్గుమన్నాయి. ఆదివారం పత్రికల ద్వారా సమాచారం తెలుసుకున్న దళిత సంఘాలన్నీ ఒక్కొకటిగా ఫరూక్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామాన్ని సందర్శించాయి. గ్రామంలో పర్యటించి దారుణానికి దారి తీసిన పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రాజశేఖర్ హత్య కుల దురహంకారంతోనే చేశారని, స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్ళయినా దళితుల పట్ల దాడులు తగ్గలేదని దళిత సంఘాల నాయకులు వాపోయారు. దళిత వర్గానికి చెందిన చంద్ర శేఖర్ అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గ అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటే అతని అన్నను కిరాతకంగా చంపడం అగ్రకుల దురహంకారమేనని మండిపడ్డారు. ఈ హత్యకు పాల్పడ్డ పాత్ర దారులతో పాటు సూత్రదారులపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా తో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి 3

ఎల్లంపల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న దళిత సంఘాల నాయకులు

దోషులను వదిలే ప్రసక్తి లేదు : ఎసిపి హామీ

పట్టణ ముఖ్య కూడలిలో పెద్ద ఎత్తున నిర్వహించిన మెరుపు ధర్నా కారణంగా జాతీయ రహదారి స్తంభించింది. దీంతో స్థానిక ఏసిపి లక్ష్మీనారాయణ అక్కడకు చేరుకుని నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయటంతో పాటు హత్య కేసు నమోదు చేసి దోషులను ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. ఏసిపి హామీ మేరకు దళిత సంఘాలు తాత్కాలికంగా ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ళ నర్సింహ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు జంగారి రవి, కేవీపీస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండీ వహీద్, ఆలిండియా సమతా పార్టీ ప్రెసిడెంట్ దానక్క సంగమేశ్వర్ కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం ప్రకాష్ కరత్ కుల నిర్మూలన

మిగతా 3లో

తాండూరులో నేషనల్ గేమ్స్

గ్రామీణ క్రీడాకారులను అంతర్జాతీయస్థాయికి తీసుకెళ్లటమే లక్ష్యం
శాసనమండలి చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి

క్రీడాకారులతో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబరు 16, ప్రభాతవార్త : తాండూరులో నేషనల్ గేమ్స్ నిర్వహిస్తామని శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పీ.మహేందర్‌రెడ్డి వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులను నేషనల్, ఇంటర్‌నేషనల్ లెవెల్‌కు ఎదిగేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. బిగ్‌బాష్ లీగ్ సీజన్-12 ఫైనల్ మ్యాచ్ ఆదివారం తాండూరులో విప్ ప్రారంభించారు. హైదరాబాద్ వర్సెస్ తాండూరు జట్ల మధ్య పోటీ జరిగింది. ఆటల్లో గెలుపోటములు సర్వసాధారణమని మహేందర్ అన్నారు. విన్నర్స్ నిరంతరం ప్రాక్టీసు చేస్తూ మరిన్ని విజయాల కోసం తాపత్రయ పడాలని సూచించారు. ఓటమి చెందిన జట్లు కృంగిపోకుండా విజయాల కోసం పోరాడాలన్నారు. బిగ్‌బాష్ ఫైనల్ విజేత జట్టుకు రూ.50 వేల నగదు, రన్నరప్ ప్రైజ్‌మనీ రూ.30 వేల నగదు అందజేస్తున్నట్లు తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మహేందర్‌రెడ్డి హితవు పలికారు. విద్యపై దృష్టి సారిస్తూనే ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. విద్య, క్రీడారంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. చెడు వ్యసనాల వల్ల నిండు నూరేళ్ల జీవితం నాశనమైతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం, జూదం, డ్రగ్స్ వంటి వాటిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. క్రీడాపోటీలను నిర్వహించేందుకు తాను ముందువరసలో ఉంటానని తెలిపారు. తన దివంగత సోదరుడు పట్నం రాజేందర్‌రెడ్డి మెమోరియల్ వాలీబాల్, క్రికెట్ పోటీలను జాతీయ స్థాయి క్రీడాకారులతో నిర్వహించామని మహేందర్‌రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ కరణం పురుషోత్తమరావు, సీనియర్‌నేతలు డాక్టర్ సంపత్, అబ్దుల్ రావూఫ్, బిర్కడ్ రఫు, ఆయుఫ్‌ఖాన్, ఇంతేహాజ్, ఆదంఖాన్, అబ్దుల్ ఖవి, అంజాద్, ఆఫ్తార్, మనీష్, విజయభాస్కర్, అజరుద్ధిన్, మారూఫ్ తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ వేదిక పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం మల్లు

ప్రపంచానికి తెలంగాణ రైజింగ్ విజన్ షో

ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్
పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆహ్వానిస్తున్నాం
డిప్యూటీ సిఎం భట్టి వెల్లడి

మహేశ్వరం, నవంబరు 16 ప్రభాతవార్త : ప్రజా ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 2047 తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంటును ప్రపంచానికి చూపిస్తామని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్ వేదిక పరిశీలనలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామన్నారు. మొదటి సంవత్సరం సాధించిన విజయాలను రాష్ట్ర ప్రజలకు చాటి చెప్పామని వివరించారు. ఈ రెండవ సంవత్సరాలలో సాధించిన విజయాలతో పాటు 2047 డాక్యుమెంట్‌ను ప్రపంచానికి వివరించాలని సీఎం రేవంత్ రెడ్డితో పాటు యావత్ క్యాబినెట్ ప్రత్యేక నిర్ణయం తీసుకుందని తెలిపారు. 2047 వరకు తెలంగాణ ఏరకంగా ఉండబోతుంది, ఏ రకంగా ఉండాలి అనే విషయాలను ప్రజా ప్రభుత్వం వివరించదలుచుకుందన్నారు. ఈ విజయాలను వివరిస్తూ భవిష్యత్తును చాటి చెప్పేందుకు నగరానికి నలు దిక్కులా అవసరమైన వేదికలను పరిశీలిస్తున్నామని, భారత్ ఫీచర్ సిటీ, హైటెక్స్, గచ్చిబౌలి, దుండిగల్ తదితర ప్రాంతాలను వేదికల కోసం పరిశీలిస్తున్నామని, భారత్ ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల ఓపెన్ ల్యాండ్‌ను పరిశీలిస్తున్నామన్నారు. ఇటీవల దుబాయ్ ఫెస్టివల్ నిర్వాహనకు ఒక కొత్త నగరాన్ని దుబాయ్ బయట ప్రాంతంలో ఎంపిక చేసి నిర్వహించారు. గ్లోబల్ సమ్మిట్ కు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్ పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రాంతం. అద్భుతమైన వాతావరణం, తక్కువ ధరలకే నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉంటాయని గ్లోబల్ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా తరలివస్తున్న పారిశ్రామికవేత్తలకు వివరించనున్నామని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఉన్నతాధికారులు సందీప్ కుమార్ సుల్తానియా, వికాస్ రాజ్, శశాంక, నర్సింహారెడ్డి, కృష్ణ భాస్కర్, ముషారఫ్ అలీ, మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

24న అస్మిత లీగ్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలు

శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త : ఈ నెల 24వ తేదీన తెలంగాణ క్రీడా పాఠశాల (హకీంపేట్)లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్-తెలంగాణ అండ్ అథ్లెటిక్ ఆఫ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఆస్మిత లీగ్ టాలెంట్ ఐడింటిఫికేషన్ క్రీడాటిక్స్ పోటీలు తెలంగాణ క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ట్రెజరర్, తెలంగాణ అసోసియేషన్ ప్రసిడెంట్ స్టాండ్లీ జోన్స్ పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఆయనతో పాటు మేడ్చల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్, పలువురు ఈ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో 300 జిల్లాలను ఎంపిక చేసి ఆయా జిల్లాల్లో ఉన్నటు వంటి బాలికల క్రీడానైపుణ్యాన్ని వెతికి తీయాలనే ఉద్దేశ్యంతో అస్మితా లీగ్ టాలెంట్ ఐడింటిఫికేషన్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించటం గర్వకారణమన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చాటిన బాలికలను 2036 సంవత్సరంలో జరిగే ఒలంపిక్స్ సన్నద్ధంగా ఈ ఎంపికలు ఈ టాలెంట్ ఐడింటిఫికేషన్ జరుగుతుందన్నారు. ఈ నెల 24వ తేదీన జరిగే బాలికల అండర్-14, అండర్-16 రన్నింగ్ ఈవెంట్స్, జంపింగ్ ఈవెంట్స్ ట్రోయింగ్ ఈవెంట్స్, ట్రాయి తలన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజశేఖర్ తెలియజేశారు. జిల్లాలో ఉన్న వివిధ పాఠశాలల, వివిధ క్రీడల అకాడమీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భారత క్రీడా సంస్థ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ బయోడేటాతో అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రిజిస్ట్రేషన్‌లో రిజిష్టర్ అయి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు ఓ. అశోక్‌కుమార్, తిరుమలరావు, భద్రం, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఘట్‌కేసర్ ప్రతిభ

ముగ్గురు విద్యార్థులకు ప్రశంసలు

ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసలు పొందారు. టి-సాట్ నెట్‌వర్క్, తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టిఎస్‌జిహెచ్ఎంఎ) ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి మేధస్సు, సృజనాత్మకతను

మిగతా 3లో

పశువధశాలకు 40 ఆవులు - తరలిస్తున్న లారీ పట్టివేత

-జియాగూడ గోశాలకు తరలింపు..నలుగురిపై కేసు

ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ నుంచి అక్రమంగా కభేళాకు తరలిస్తున్న 40 ఆవులను పట్టుకున్నారు. ఘట్‌కేసర్ ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద లారీని ఆపి చూడగా ఆవులు ఉండటంతో ఘట్‌కేసర్ పోలీసులకు అప్పగించారు. ఏపీలోని తుని పశువుల సంతలో గోవులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లోని బహదూర్‌పుర పశు వధశాలకు తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న గోరక్షక్ కార్యకర్తలు పోలీసులకు సమాచారం ఇద్దడంతో ఓఆర్ఆర్ టోల్‌ప్లాజా వద్ద లారీని ఆపి లారీ డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురిని విచారించిన ఘట్‌కేసర్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, యువమోర్చ జిల్లా అధ్యక్షులు పవన్‌రెడ్డి తదితరులు చేరుకొని ఆవులను పరిశీలించారు. గోవులను అత్యంత క్రూరంగా లారీలో తరలించడం దారుణమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆవుల అక్రమ రవాణా ఆగడం లేదని పోలీసులు గట్టి చర్యలు తీసుకొని ఆవుల అక్రమ రవాణాను అరికట్టి గోవధ నిషేధ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రావుల శ్రీకాంత్, పవన్, ఉదయ్, అనిల్‌గౌడ్, వంశీలు ఆవులను పోలీసులకు పట్టించారు. పట్టుకున్న ఆవులను జియాగూడలోని గోశాలకు తరలించినట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

కేశవరంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం అనంతరం లబ్ధిదారులను అభినందిస్తున్న మేడ్చల్ ఎఎంసి చైర్మన్ నర్సింలు యాదవ్

పేదల సొంతింటి కల నెరవేర్చటమే లక్ష్యం

దశలవారీగా బిల్లులు ఇస్తున్నాం
ఇందిరమ్మ పైలట్ ప్రాజెక్టుకు కేశవరం ఎంపిక కావటం హర్షణీయం
ఎఎంసి చైర్మన్ నర్సింలుయాదవ్

శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త : పేదలకు ఇందిరమ్మ ఇళ్లు రావటం ఓ వరంగా భావిస్తున్నట్లు, ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేద వారికి సొంత ఇంటి కల నెరవేర్చటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి కావటంతో దాన్ని ఏఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్ ప్రారంభించి లబ్ధిదారులు చెన్నూరి లింగమ్మ దంపతులను గృహ ప్రవేశం చేయించారు. మేడ్చల్ నియోజక వర్గంలోని మూడుచింతలపల్లి కేశవరం గ్రామాన్ని రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద గుర్తించి పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగ మేడ్చల్ ఎఎంసి

మిగతా 3లో

మోడీ నాయకత్వంతోనే దేశాభివృద్ధి సాధ్యం



జిన్నారం, నవంబరు 16, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లోకి యువకులు పెద్ద ఎత్తున చేరడానికి, దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న అభివృద్ధి, స్థానికంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే ప్రధాన కారణం అని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ బీజేపీ పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెండ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ చేరికలో భాగంగా 13వ వార్డు, పాతబస్తీ, పెద్దమ్మ గుడి ప్రాంతానికి చెందిన సుమారు 30 మంది యువకులు,14వ వార్డులోని సమీర్ ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు పార్టీ సిద్ధాంతాలకు, నాయకత్వానికి ఆకర్షితులై కిషోర్ చారి నేతృత్వంలో వచ్చిన ఈ యువత బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ చారి, రవీందర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ అఖిల్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్, బన్నీ, విష్ణు చారి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ విస్తరణ పనులకు శ్రీకారం

పటాన్‌చెరు: నవంబరు 16, ప్రభాతవార్త : నూతన దేవాలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ ఇసుక బావిలో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మల్లన్న స్వామి దేవాలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన గదులు, షెడ్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తులసిరెడ్డి, దామోదర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గుంతల మయంగా మారిన చౌటకూరు-బొమ్మారెడ్డి గూడెం రోడ్డు దృశ్యం

గుంతల చింతకు చెల్లు చీటీ

వర్షాలకు దారుణంగా దెబ్బతిన్న పంచాయతీ రాజ్ రోడ్లు

రాపోకలకు తీవ్ర అసౌకర్యం

జిల్లాలో రూ.కోటి 28 లక్షలు మంజూరు

నియోజకవర్గంలో 14 రోడ్లకు 35.3 లక్షల మంజూరు

నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

పుల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంచాయితీరాజ్ రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు అయినట్లు కలెక్టర్ పి ప్రావీణ్య పరిపాలన ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని 58 పనులకు 1 కోటి 28 లక్షల 34 వేల రూపాయలు మంజూరు కాగా అందోల్ నియోజకవర్గంలోని 6 మండలాల్లో 14 పనులకు ఎన్డీఆర్ఎఫ్ పథకంలో 35.3లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్లు,కల్వర్టులు, చిన్న వంతెనలు, లో లెవల్ కాజ్‌వేల మరమ్మత్తులకు 5 కోట్లు మంజూరు చేసింది. పుల్‌కల్ మండలంలోని బస్వాపూర్ నుంచి ముదిమాణిక్యం చౌరస్తా వరకు 2.50 లక్షలు, జడ్పీ రోడ్డు నుంచి మంతూరు వయా రాయిపాహాడ్‌కు 2.80 లక్షలు, సింగూరు ప్రాజెక్టు రోడ్డు నుంచి ముదిమాణిక్యం రోడ్డుకు 1.50లక్షలు, చౌటకూరు మండలంలోని పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కోర్పోల్‌కు 2.10లక్షలు, పిడబ్ల్యూడీ రోడ్డు నుంచి శేరిరాంరెడ్డిగూడెం, ఉప్పరిగూడెంకు 3లక్షల, ఆర్‌అండ్‌బి రోడ్డు నుంచి లింగంపల్లి వయా వెంకటకిష్టాపూర్‌కు 2.50లక్షలు మంజూరు అయ్యాయి. మంజూరయిన నిధులతో త్వరలో పంచాయతీ రాజ్ అధికారులు మరమ్మతు పనులు చేపట్టనున్నారు.

నాలుగు నెలలకే నరకం!

పుల్‌కల్, నవంబరు 16, ప్రభాతవార్త: అత్తింటి ఆరళ్లకు అబల ఆత్మహత్య చేసుకున్న సంఘటన పుల్‌కల్ పోలీసు ఠాణా పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పుల్‌కల్ ఎఎస్ఐ వెంకటేశం కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి...సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలంలోని బిజిలిపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి (26)ను 20 నెలల క్రితం పుల్‌కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన పట్నం ప్రవీణ్‌తో వివాహం జరిగింది. వివాహ సమయంలో ప్రవీణ్‌కు9లక్షల రూపాయలతో పాటు బంగారం, ఇతర సామాగ్రి అందచేసి బంధువుల సమక్షంలో వివాహం జరిపించారు. 4 నెలల పాటు సాఫీగా సాగిన వీరి జీవితం అనంతరం అదనపు కట్నం కోసం భర్తతో పాటు అత్తామామలు లక్ష్మిని మానసికంగా శారీరకంగా వేధించడం ప్రారంభించారు. అత్తింటి వేదింపులు అధికంగా కావడంతో తల్లిదండ్రులకు విషయం ఫోన్ ద్వారా తెలిపింది. పుట్టింటికి తనను తీసుకువెళ్లాలని ప్రాధేయపడింది. అనంతరం తల్లి అంబమ్మ వచ్చి లక్ష్మిని పుట్టింటికి తీసుకువెళ్లింది. 3 నెలల తర్వాత భర్త ప్రవీణ్ గ్రామ పెద్దల సమక్షంలో ఇప్పటి నుంచి బాగా చూసుకుంటానని హామి ఇచ్చి కాపురానికి తీసుకువెళ్లాడు. నెల రోజులు అన్యోన్యంగానే సాగింది. ఆ తర్వాత వీరి మధ్య కలహాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇటీవల లక్ష్మిని భర్త, అత్తామాలలు మరో మారు నరకం చూపించారని.. వారి ఆరళ్లు తాళలేక జీవితంపై విరక్తి చెంది తమ కుమార్తె అత్తింట్లోనే దూలానికి ఉర వేసుకుందని మృతురాలి తల్లి అంబమ్మ తెలిపారు. భర్త ప్రవీణ్ స్థానికుల సహాయంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతురాలికి 10 నెలల పాప ఉంది. తల్లి అంబమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జోగిపేట సిఐ అనీల్‌కుమార్ వివరించారు.

మూడుముళ్లు వేసిన తర్వాత మూడు నెలలే అన్యోన్యం

అదనపు కట్నం కోసం భర్త సహా అత్తింటి వేధింపులు

మాట వినందుకు శారీరకంగా చిత్రహింస

తాళలేక పుట్టింటికి వచ్చేసిన లక్ష్మి

పెద్దల సమక్షంలో రాజీకొచ్చిన భర్త

ఆత్మహత్య చేసుకున్న లక్ష్మి

బాగా చూసుకుంటానని నమ్మించి మళ్లీ రాద్ధాంతంన

ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్న బాధితురాలు

మృతురాలికి 10 నెలల పాప

తల్లి అంబమ్మ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు

కలెక్టర్ హైమావతికి స్వామి వారి చిత్ర పటాన్ని అందజేస్తున్న దృశ్యం

కొమురవెల్లి మల్లన్నకు కోటి దండాలు

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కలెక్టర్ హైమావతి

కొమురవెల్లి, నవంబరు 16, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని ఆదివారం జిల్లా కలెక్టర్ కట్ట హైమావతి కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో టంకశాల వెంకటేశ్వర్లు, వేదపండితులు కలెక్టర్ కుటుంబీకులకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి తీసుకెళ్లి సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. వేదపండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో జిల్లా అభివృద్ధి పథంలో, ఆగ్రస్థానంలో నిలువాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో జరిగే శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణం, ఉగాది వరకు జరిగే జాతర ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఏడుపాయలలో భక్తుల సందడి...

పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత సన్నిధిలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది, సుదూర ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయలకు చేరుకొని దుర్గామాతను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం కుంకుమార్చనలు, తల నీలాలు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు, ఈ సందర్భంగా వేద పండితులు పార్థివ్ శర్మ, రాము, నాగరాజు, రాజశేఖర్ శర్మ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులకు ఇబ్బందులు రాకుండా ఏడుపాయల ఈవో చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది, సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బ్రహ్మచారి, నర్సింలు, బత్తినీ రాజు,వరుణ చారి,నరేష్, తదితరులు ఏర్పాట్లు చేయగా ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తగిన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

దుర్గమ్మను దర్శించుకుంటున్న భక్తులు

హాస్టల్ విద్యార్థులకు కార్తీకం స్పెషల్

మనూర్, నవంబరు 16, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లోని సాంఘీక సంక్షేమ వసతి గృహం విద్యార్థులకు ఆదివారం వన బోజనాలు ఏర్పాటు చేసినట్లు వసతి గృహం వార్డెన్ రాజిరెడ్డి తెలిపారు. కార్తీక మాసాన్ని పురష్కరించుకుని వన భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రకృతి అందాలను చూపిస్తూ విద్యార్థులకు వన భోజనాలు ఏర్పాటు చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంభోజి, విద్యార్థులు పాల్గొన్నారు.

వన భోజనాలకు వెళుతున్న వసతి గృహం విద్యార్థులు

నివాళి

అల్లాదుర్గం మండలం సిల్వర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేత నరసింహారెడ్డి మృతికి మంత్రి దామోదర్ రాజనర్సింహా సంతాపం తెలిపారు. భౌతికకాయం వద్ద నివాళులర్పించారు.

మరో కరెంటు కాటు

విద్యుదాఘాతాలతో బలవుతున్న మూగజీవాలు

ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచెలేక ఎద్దుకు షాక్

అక్కడికక్కడే మృత్యువాత

జోగిపేట, నవంబరు 16, ప్రభాతవార్త: వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణకోసం ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె నిర్మాణం చేయక పోవటంతో ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ తీగలు తగలి, విదుత్ షాక్‌కు గురై ఒక ఎద్దు మృతి చెందిన సంఘటన అందోలు శివారులో జరిగింది. జోగిపేటకు చెందిన కుమ్మరి మహేష్ తన వ్యవసాయ పొలంలో తనకున్న రెండు ఎడ్లతో శనివారం దుక్కిదున్నాడు. అనంతరం భోజన సమయానికి తాను భోజనం చేస్తూ వాటిని మేతమేయడానికి వదిలిపెట్టారు. వారి పొలానికి పక్కనే ఉన్న పులుగు కిష్టయ్య వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు ఒక ఎద్దు గమనించినప్పటికీ మేత మేస్తుందిలే అని ఊరుకున్నాడు. ఆ ట్రాన్స్‌ఫార్మర్ మరీ కిందికి ఉండటం, దానిచుట్టూ ఏలాంటి కంచెలేక పోవటంతో ఎద్దు మేతమేసుకుంటూ వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్‌కు, దాని వైర్లకు తాకి, విద్యుత్ షాక్‌కు గురై కండ్లముందే మహేష్‌కు చెందిన ఎద్దు మృతి చెందింది. ఆ ఎద్దు ఖరీదు సుమారుగా రూ.80వేలకు పైగా ఉంటుందని, సంవత్సరాలుగా ఇష్టంగా పెంచుకున్న ఎద్దు తన కండ్ల ముందే మరణించటం తనను తీవ్రంగా కలిచి వేసందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఎద్దు మృత్యువాత పడిందని ఆరోపించారు. విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని ఆయన కోరారు. నెల రోజులక్రితమ మల్లన్న కాలనీలో కుమ్మరి సుధాకర్‌కు చెందిన ఎద్దు కూడా విద్యాత్ షాక్‌కు గురై మృతిచెందిందని పేర్కొన్నారు.

సిఎంకు లేఖ రాస్తా

మెడికల్ కాలేజీకి మదన్‌మోహన్ పేరు పెట్టాలి

తెలంగాణ ఉద్యమంలో ఆయన సేవలు చిరస్మరణీయం

విగ్రహావిష్కరణ సభలో మాజీ మంత్రి హరీష్

సిద్దిపేట అర్బన్, నవంబరు 16, ప్రభాతవార్త : సిద్దిపేట మెడికల్ కాలేజీకి స్వీర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ పేరు పెట్టేలా సిఎంకి లేఖ రాస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.

జిల్లా కేంద్రంలోని విక్టరీ చౌరస్తా వద్దగల పార్కు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ మాజీ మంత్రి అనంతుల మదన్‌మోహన్ 93వ జయంతి సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి , వరంగల్ మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్‌తో కలిసి ఆదివారం ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకంటే వ్యక్తులు చేసిన కృషి గొప్పదన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో సిద్దిపేట ఎన్నికల్లో మదన్‌మోహన్‌ను గెలిపించారని మలిదశ ఉద్యమ ఎన్నికల్లో కెసిఆర్‌ను గెలిపించారని గుర్తు చేశారు. స్వర్గీయ మదన్ మోహన్ ఎలాంటి సౌకర్యాలు లేని సమయంలో తెలంగాణ ఉద్య మాన్ని గొప్పగా నడిపించారని తెలిపారు. సిద్దిపేటకు మదన్ మోహన్, కెసిఆర్‌కు విడదీయని సంబంధం ఉందన్నారు. మదన్‌మోహన్ రాజకీయ నేతగా కాకుండా ఒక వ్యక్తిగా తనదైన శైలిలో సిద్దిపేటకు సేవ చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి మదన్‌మోహన్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హరీష్‌రావు

ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

హోరా హోరీ

పోలీసులకు, పాత్రికేయులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

పోలీస్ జట్టు విజయం

మెదక్ టౌన్, నవంబరు 16, ప్రభాతవార్త: మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. పోలీస్ వర్సెస్ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హోరాహోరీగా సాగింది. ఆదివారం మెదక్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదిక అయింది. రెండు జట్లు హోరాహోరీగా తలపడగా పోలీస్ జట్టు విజయం సాధించింది. ఈ మ్యాచ్ కు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరై ఇరు జట్లకు ట్రోఫీ ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ మైదానం కోసం తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. క్రీడా స్ఫూర్తితో ఉద్యోగరీత్యా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రశాంతమైన వాతావరణం లో ఈ మ్యాచ్ ఆడడం సంతోషదాయకమన్నారు. మెదక్ పట్టణ అభివృద్ధి కోసం 50 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నిరంతరం మెదక్ నియోజకవర్గం అభివృద్ధికై కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీనివాస రావు క్రీడా స్ఫూర్తితో జర్నలిస్టులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. రెండు నెలలో జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన క్రికెట్ మైదానం పూర్తవుతుందన్నారు. ఇందుకు పిచ్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఈ మైదానం లో పోలీసులే కాకుండా క్రీడా నైపుణ్యం ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌కు ఫాంహౌస్ ఉంటే నిరూపించండి

కవిత ఆరోపణలపై బిఆర్ఎస్ కౌంటర్

నిరూపించలలేకపోతే తన వద్ద ఉన్న రూ. 100 కోట్లు ప్రజలకు పంచాలని డిమాండ్

నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త : బిఆర్ఎస్ నాయకులను విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ కల్వకుంట కవితకు లేదని, కెటిఆర్, హరీష్ రావులను విమర్శిస్తే ఖబడ్దార్ అని మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగచంద్రశేఖర్‌లు హెచ్చరించారు. ఆదివారం నర్సాపూర్‌లో ఎమ్మెల్యే సునీతారెడ్డి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు రెడ్డిపల్లిలో 400 ఎకరాల ఫామ్ హౌస్ ఉన్నట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు. అది అవస్తామైతే నీ దగ్గర ఉన్న 100 కోట్ల రూపాయలు ప్రజలకు పంచుతావా అని ఎమ్మెల్సీ కవితకు సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారి రేవంత్‌రెడ్డి వదిలిన బాణంగా కవిత వ్యవహార తీరు కనిపిస్తోందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని విమర్శించడం పట్ల బిఆర్ఎస్‌నాయకుల మండిపడ్డారు. టిఆర్ఎస్ పార్టీ పెట్టిన బిక్షతోనే ఎంపీగా ఎమ్మెల్సీగా ఎన్నికై టిఆర్ఎస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కూతురు కావడం వల్లనే ఇన్ని రోజులు ఓపికతో సహించామన్నారు. కెసిఆర్ లేకపోతే కవిత అడ్రస్ ఎక్కడని ప్రశ్నించారు. కేటీఆర్‌ను హరీష్ విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అయితే బిఆర్ఎస్ నామకులు విమర్శిం చడం ఎమ్మెల్సీ కవిత చౌకబారు తనానికి నిదర్శమని వారు ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ కవితను అడుగడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా అవగాహనతో మాట్లాడాలని ఎమ్మెల్సీ కవితకు వారు సూచించారు. లేనిపక్షంలో తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత అడ్రస్ గల్లంతవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్,బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు భోగశేఖర్, పట్టణ అధ్యక్షుడు పంబల బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు గౌడ్, నాయకులు విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి మెడలు వంచి.. మూడు ముళ్లకు యత్నం

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

నర్సాపూర్, నవంబరు 16, ప్రభాతవార్త : నర్సాపూర్ పట్టణంలోని నర్సాపూర్ సంగారెడ్డి రోడ్డు గల క్లాసిక్ గార్డెన్‌లో జరుగుతున్న బాల్యవివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు, పోలీస్ అధికారులు అడ్డుకొని బాల్యవివాహాన్ని అడ్డుకొని నిలిపివేశారు. అనంతరం ఇరువురి తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ పెళ్లికి సంబంధించిన వధూవరులను సంగారెడ్డి జిల్లాకు చెందినవారు కావడంతో సంగారెడ్డి ఐసిడిఎస్ అధికారులకు ఈ కేసును అప్పగించడం జరిగిందని డి డబ్ల్యు ఓ హేమ భార్గవి వెల్లడించారు. అనంతరం జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి హేమ భార్గవి మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడైనా వివాహాలు జరుగుతే ప్రజా ప్రతినిధులు అధికారులు ఫంక్షన్ హాల్ నిర్వాహకులు ఫోటోగ్రాఫర్లు బ్యాండ్ వారు పురోహితులు పాస్టర్లు కాజాలు తప్పకుండా అమ్మాయికి అబ్బాయికి వివాహ వయసు తెలుసుకోవాలని సూచించారు ఒకవేళ వారికి అమ్మాయికి 18 అబ్బాయికి 21 సంవత్సరాలు నిండని పక్షాన తొలి దశలోనే బాల్యవివాహం జరగకుండా చూసుకోవాలన్నారు బాల్యవివాహాలను ఆపడం ద్వారానే బాల్యాన్ని రక్షి ంచుకున్న వారం అవుతామని వెల్లడించారు. ఇతర జిల్లా వారైనా ఇట్టి ప్రాంతంలో బాల్యవిహాలు జరిగితే ఫంక్షన్ హాల్ యాజమాన్లు వయసు నిర్ధారణ చేసుకొని ఆధార్ కార్డు ప్రామాణికం కాదు బర్త్ సర్టిఫికెట్ లేదా ఎడ్యుకేషన్ సర్టిఫికెట్‌ను చూసి వయసు నిర్ధారణ చేసుకోవాలని కోరారు. అన్నపూర్ణ స్వప్న చైల్డ్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గంగాధర్ నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మహేశ్‌గౌడ్

402 మందికి వైద్య పరీక్షలు
..మందుల పంపిణీ
-నీలిమలో 50 శాతం రాయితీపై వైద్యం: ఏఓ

ఘట్‌కేసర్, నవంబరు 16, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లో ఆదివారం నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ వైద్య పరీక్షలు చేయించుకొని శిభిరాన్ని సందర్శించారు. గ్రామీణ ప్రాంతాలోని పేద ప్రజలకు ఉచితంగా వైద్యం అందించాలని ఆయన కోరారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే శిభిరంలో నీలిమ ఆసుపత్రి వైద్యులు పాల్గొని 402 మందికి వివిధ రకాల పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఘణాపూర్, లింగాపూర్, ఫకీర్‌టెక్యాలకు చెందిన వారు వైద్య పరీక్షలు చేయించుకొని వైద్యుల సూచనలు తీసుకున్నారు. అన్నోజీగూడ-జోడిమెట్లలోని నీలిమ ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలు అందిస్తారని అవసరమైన చికిత్సలకు 50 శాతం రాయితీ ఉంటుందని ఆసుపత్రి ఏఓ నాగేశ్ తెలిపారు. ఇప్పటటి వరకు నీలిమ ఆసుపత్రి వారు 110 ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి పేదప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని, ప్రతినెలా గర్భిణీలకు నీలిమ 9 కార్డు ద్వారా ఉచిత మందులు, తక్కువ ధరలకు చికిత్స కల్పిస్తున్నారని తెలిపారు. ఈసందర్భంగా పలువురికి 50 శాతం రాయితీ ఆరోగ్య కార్డును అందజేశారు. పేదల కోసం కార్పొరేట్ వైద్యం అందిస్తున్న నీలిమ ఆసుపత్రి యాజమాని-జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శిభిరం ఇంచార్జ్ ఎడ్ల భరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశగౌడ్, మాజీ వార్డుసభ్యులు వేముల శంకర్‌గౌడ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోగికి సన్‌రైజ్ ట్రస్ట్ రూ.20 వేలు ఆర్థికసాయం

సోమేష్ భార్యకు చెక్కు అందజేస్తున్న సన్‌రైజ్ ట్రస్ట్ సభ్యులు

ఘట్‌కేసర్, నవంబరు 16, ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న ఓరోగికి సన్‌రైజ్ ట్రస్ట్ రూ.20 వేలు ఆర్థికసాయం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ట్రస్ట్ కార్యాలయ ఆవరణలో బాధితుడు సోమేష్ భార్యకు రూ.20 వేల చెక్కును ట్రస్ట్ సభ్యులు చెక్కులు అందజేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్లలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న మచల సోమేష్ ఆవు ఢీకొట్టడంతో తొడ బాగంలో కర్ర గుచ్చుకొని గాయమైంది. ఇన్ఫెక్షన్ కావడంతో రెండు సార్లు శస్త్రచికిత్స చేసినా పూర్తిగా నయం కాలేదు. కాలు తొలగించే పరిస్థితి రాగా క్యాన్సర్ అనుమానంతో ప్రస్తుతం బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సోమేష్ భార్యకి కొంతకాలంగా ప్రైవేటు కంపెనీలో పనిచేస్తుండగా యంత్రంలో పడి కుడి చెయ్యి పోయింది. ఆయనకు 17 సంవత్సరాల చిన్న కొడుకు పుట్టుకతో వికలాంగుడు. వీరి కుటుంబ దయనీయ స్థితిని ట్రస్ట్ సభ్యులు టి.కృష్ణ ట్రస్ట్ దృష్టికి తీసుకువచ్చారు. ఈమేరకు ట్రస్ట్ తరపున రూ.20 వేల చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వై.సుందరరావు, ఎం.శ్రీకాంత్, డి.ఐలయ్య, ఎ.వీరారెడ్డి, బి.సోమయ్య, ఎన్.రామయ్య, టి.కృష్ణ, వి.ఎల్లప్పలు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఫలితం దక్కుతుంది

చిన్నతనంలోనే పిల్లలకు క్రమశిక్షణ అలవాటు చేయాలి
..ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవాలి
..ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలు కాదు..అవినీతి లేకుండా చేయాలి
..చిత్తశుద్ధితో భగవత్ ధ్యానంతో ఏదైనా సాధ్యం
..మహాసహస్రావధాని,పద్మశ్రీ పురస్కార గ్రహీత గరికపాటి నరసింహరావు

ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులకు మెమెంటోను అందిస్తున్న గరికపాటి నరసింహారావు

భక్తులకు ప్రవచనాలు అందిస్తున్న గరికపాటి నరసింహారావు

కొడంగల్, నవంబరు 16, ప్రభాత వార్త : తల్లిదండ్రులు చిన్న తనం నుండే తమ పిల్లలకు క్రమశిక్షణను అలవాటు చేయాలని ప్రవచన కర్త,మహా సహస్రావధాని,పద్మశ్రీ పురస్కార గ్రహిత గరికపాటి నరసింహారావు అన్నారు.ఆదివారం పట్టణంలోని కెఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో ఆధ్యాత్మిక,ధార్మిక సేవా సమితి 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విచ్చేసిన ఆయన భక్తులకు ప్రవచనాలను అందించారు.10మంది ఏది చేస్తే అదే చేయడం మానుకోవాలని,అందులో ఎంతవరకు నిజమున్నదో ఆలోచించుకోవాలని అన్నారు.విషయ పరిజ్ఞానం తెలుసుకొని మసులుకోవాలని,ప్రతి మనిషిలో గుడి ఉందని,భగవంతుడిని దర్శించుకునే క్రమంలో తొక్కిసలాటలకు వెళ్తు ప్రమాదాలకు గురికాకుడదని అన్నారు.ప్రభుత్వాలు అందించే ఉచితాలు నిరుపేదలకు అందించాలని,అవినీతి లేకుండా ప్రభుత్వాల లక్ష్యంగా మారిన సమయంలోనే అభివృద్ధి సధ్యమవుతుందని అన్నారు.ఆధ్యాత్మిక జ్ఞానం పెంపొందించుకోవడంతో మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు.హిందూ ధర్మంలో భగవంతుడిని ఎన్నో రూపాల్లో కొలుస్తున్నారని అన్నారు.శివనామస్మరణతో అన్ని విద్యలు ప్రాప్తిస్తాయని,గణనాధుడు తలపెట్టిన కార్యాలను సిద్ధంచేందుకు పూజిస్తామని,ఇలాగే ఎన్నో రూపాల్లో హిందువులు భగవన్నామ స్మరణ చేస్తున్నారని పేర్కొన్నారు.నిరుపేదలకు బడుగు,మలహీన వర్గాల ప్రజలకు చేయూతనివ్వాలని అన్నారు.ప్రతి వ్యక్తి కష్టపడుతూ వృద్ధిలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారు.అడిన మాట తప్పకుండా విద్య వినయంతో ధర్మబద్ధంగా నడుకోవడంతోనే సిరిసంపదలు లభిస్తాయని అన్నారు.అత్తమామలను,తల్లిదండ్రులను గౌరవించడం, సమాజంలో క్రమశిక్షణతో మెలగడంతోనే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు.భగవత్ ధ్యానంతో ఏదైనా సాధించవచ్చని,చెడు చూడకుండా,తప్పుడు మాటలు మాట్లాడుకుండా,చిత్తశుద్ధి కలిగిన మనస్సుతో దైవారాధన చేయడంతో ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు.చిన్నారులను క్రమశిక్షణతో పెంచాలని,5 ఏళ్ళ వరకు చిన్నారులు భగవంతుడితో సమానమని,5 ఏళ్ళ నుండి 20 ఏళ్ళ వరకు దేశ సాంస్కృతి ,సాంప్రదాయాలను వివరించాలని,పెద్దలను గౌరవించేలా చూడాలని ,తప్పుడు పనులు చేసిన వెంటనే అలా చేయడం తప్పని వివరించాలని అన్నారు.నీతి నిజాయితీగా వ్యవహరించడం,సాంస్కృతి సాంప్రదాయాలను అచరించడంతో లక్ష్మీదేవి కటాక్షిస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఆధ్యాత్మిక,ధార్మిక సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

కన్హ వనంలో గ్రాన్యూల్స్ గ్రీన్ ఆర్ట్ ఫుల్ నెస్ రన్

ఆరోగ్యం.. సమాజ ఐక్యత కోసం గ్రాన్యూల్స్ గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ లో పాల్గొన్న అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్

కన్హ వనంలో గ్రాన్యూల్స్ గ్రీన్ ఆర్ట్ ఫుల్ నెస్ రన్ ప్రారంభిస్తున్న ప్రముఖులు

రన్ లో పాల్గొన్న ముఖ్య అతిథులు, క్రీడాకారులు

నందిగామ, నవంబరు 16, ప్రభాత వార్త : ఆరోగ్యంతో పాటు సమాజ ఐక్యతకు మార్గం చూపుతూ గ్రాన్యూల్స్ గ్రీన్ హార్ట్ ఫుల్ నెస్ రన్ నిర్వహించిన కన్హ శాంతి వనం సేవలు అభినందనీయమని లా అండ్ ఆర్డర్ అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్ అన్నారు. ఆదివారం నందిగామ మండలం కన్హ శాంతి వనంలో గ్రాన్యూల్స్ గ్రీన్ హాట్ ఫుల్ నెస్ రన్, ప్లాంటేషన్ వీక్ నాల్గవ ఎడిషన్ లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం మరియు ఐక్యత కోసం సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకురావడంలో.. మొక్కలను పెంచి సంరక్షి ంచడంలో హార్ట్ ఫుల్ నెస్ చేస్తున్న కృషి గర్వకారణం అన్నారు. శాంతి, ఆనందం, జ్ఞానాన్ని, యోగ, సంతృప్తి, అంతర్గత ప్రశాంతత, నిశ్చలత, కరుణ ,ధైర్యం ప్రతి ఒక్కరికి అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నా హార్ట్ ఫుల్ నెస్ గైడ్ దాజి సేవలను కొనియాడారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కీర్మాని,జాతీయ బాడ్మింటన్ పుల్లెల గోపీచంద్ ,గ్యానుల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమ చిగురుపాటి, ప్రముఖ చిత్ర నిర్మాత దిల్ రాజు, సినీనటి మెహరీన్ పిర్ధాజా, ఫాతిమా పాటిల్, సంజయ్ సెహగల్ , రచన మెహతా, ఆనంద్ సంజీవ్ దూగర్ పాల్గొన్నారు. రన్ లో పాల్గొన్న వారికి

అవార్డు అందుకుంటున్న మోక్షధృతి

క్రమశిక్షణ, పట్టుదలతో కృషి చేస్తే గుర్తింపు
-నృత్యకారిణి మోక్షధృతికి ప్రశంసలు

ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త: కూచిపూడి నృత్యకళాకారిణి మోక్షధృతికి ఉజ్వల భవిష్యత్తు ఉందని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ అన్నారు. నాచారంలోని ఓకన్వెన్షన్‌లో లహరి శ్రీనృత్యనికేతన్-కూచిపూడి డ్యాన్స్ అండ్ కర్ణాటక మ్యూజిక్ అకాడమీ 38వ వార్షికోత్సవ వేడుకలు నాట్య గురువు ఝాన్సీరాం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌కు చెందిన మోక్షధృతి అద్భుతమైన నృత్య ప్రదర్శనతో ఆహూతులను అలరింపజేశారు. అతిథి నల్లా రాధాకృష్ణతో పాటు హెచ్ఆర్‌మైండ్ మేనేజ్‌మెంట్ ప్రతినిధి పంగివరపు రవికుమార్, సాంస్కృతిక బంధు కె.మాధవిలత, కురుకంటి కళాక్షేత్రం డైరక్టర్ రాధికలు పాల్గొన్నారు. మోక్షధృతతి ప్రతిభను గుర్తించిన నిర్వహకులు ప్రత్యేక పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన నృత్యకళాకారిణిగా ఎంపిక కావడంతో బెస్ట్ ఫెర్ఫార్మర్ అవవార్డును మోక్షధృతికి అందజేసి ఆమె తల్లిదండ్రులు ప్రవర్షి, శంకర్‌లను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈకార్యక్రమంలో సిటి కోర్టు సూపరింటెండెంట్ అంజనీకుమారీ, నాచారం ఇంటలెక్చువల్ ఫోరం కోకన్వీనర్ ఎంవి.ప్రేమ్‌కుమార్, బుల్లితెర నటులు పసునూరి శ్రీనివాసులు, అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతోనే ప్రజాస్వామ్య మనుగడ

అంబేద్కర్‌కు నివాళులు అర్పించి మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్

ఘట్‌కేసర్, నవంబర్ 16, ప్రభాతవార్త: దళితుల కోసం కాకుండా ప్రతి అణగారిన వర్గానికి, ప్రతి వెనుకబడిన కుటుంబానికి హక్కులు అందించాలనే ఉద్దేశ్యంతో అంబేద్కర్ రిజర్వేషన్లను కల్పించారని బీఆర్ఎస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 240వ వారం నిత్యపూలమాళ కార్యక్రమం నిర్వహించారు. అవుషాపూర్‌కు చెందిన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళఉలు అర్పించారు. పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొండల్‌రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం లేకుంటే ప్రజాస్వామ్యం నశిస్తుందని అని అంబేద్కర్ చెప్పిన మాటలను అన్ని వర్గాల ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు. అంబేద్కర్ జ్ఞానం, ధైర్యం, నమ్మకం అనునిత్యం చేసిన పోరాట ఫలితంగానే దేశానికి లభించిన శాశ్వత సామాజిక న్యాయ వ్యవస్థ ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఇచ్చిన సామాజిక కోవిధుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈసందర్భంగా అందరూ భారత రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు మేకల దాసు, అవుషాపూర్ మాజీ సర్పంచ్ పెద్దొళ్ల రమేశ, మాజీ వార్డుసభ్యులు బొడిగె శ్రీనివాస్‌గౌడ్, చిలుగూరి ఆనంద్, కె.సుదర్శన్‌రెడ్డి, ఇ.దయాకర్‌రెడ్డి, వి.నాగరాజుచారీ, కె.నర్సింగ్‌రావు, జి.వినయ్‌రెడ్డి, ఎండి.బురాన్‌సబ్, కె.సత్యం, ఎం.రాజేశ్‌కుమార్, కడప రవీందరన్, బి.సురేశ్‌గౌడ్, కృష్ణంరాజు, బి.గణేశగౌడ్, సి.నిఖిల్, ఇ.విష్ణు, జె.అఖిల్, డి.శివకృష్ణ, సి.ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్‌లో కులకలం
(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రవర్తన మార్చుకొని చట్టబద్ధంగా మేజర్లైన ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. పోలీసుల రక్షణ వైఫల్యం కారణంగా జరుగుతున్న హత్యలను నివారించాలని చెప్పారు. ముందర నుంచి మేజర్ అయిన ప్రతి యువతి యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకుని స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిందన్నారు. దానిని ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని డిమాండ్ చేశారు. బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలన్నారు. రాజశేఖర్ జీవిత సహచరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆమె కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ కేసు మాత్రమే కాకుండా హత్యానేరంతో పాటు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు . కుల దురహంకార హత్యలు జరిగినప్పుడు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం వల్ల ఈ హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా సమతా పార్టీ ప్రెసిడెంట్ దానక్క సంగమేశ్వర్ కెవిపిఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం ప్రకాష్ కరత్ కుల నిర్మూలన సంఘం ఎగ్జిక్యూటివ్ కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేపల్లి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ఘట్‌కేసర్ ప్రతిభ
(మొదటి పేజీ తరువాయి)

పెంపొందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోటీలను నిర్వహించారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో బాలవక్త, వ్యాసరచన, క్విజ్ ప్రధాన ఈవెంట్స్‌గా 6 నుంచి 10వ తరగతి చదువతున్న విద్యార్థులకు ఈపోటీలను నిర్వహించారు. ఘట్‌కేసర్ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల నుంచి 9వ తరగతి విద్యార్థిని డి.తేజస్విని వ్యాసరచన పోటీలో రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలువగా వి.కావేరి, ఎం.అఖిలలు క్విజ్, బాలవక్త పోటీలలో రాష్ట్ర స్థాయివరకు గట్టి పోటీనిచ్చారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న తేజస్విని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంది.

వివిధ పోటీలలో రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చాటి పాఠశాలకు వన్నె తెచ్చిన విద్యార్థులను వారికి దిశానిర్దేశం చేసిన ఉపాధ్యాయిని బి.పద్మజను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.విజయ సన్మానించారు. టీచర్ల సమిష్టి కృషితో పాఠశా కీర్తి ప్రతిష్టలు రాష్ట్ర స్థాయి వరకు మారుమోగుతున్నాయని ఆమె ప్రశంసించారు. భవిష్యత్తులో జడ్పీ బాలికల పాఠశాల ప్రతిభకు రాష్ట్రానికే ఆదర్శం కావాని ఆమె ఆకాక్షించారు.

ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి
పరువు హత్యపై రాజకీయ నాయకులు నోరు మెదపరేం?
ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చెర్ర రమేష్

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాతవార్త : ఆదిపత్య కులాలకు అన్యాయం జరిగినప్పుడు పేలుతున్న పోలీసుల తుపాకీ అణచబడిన వర్గాలకు అన్యాయం జరుగుతున్నప్పుడు ఎందుకు మూగబోతోందని గిరిజన సంఘం కేశంపేట మండల నాయకుడు బద్రునాయక్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు చెర్ర రమేష్ మాదిగ ప్రశ్నించారు. పరుఖ్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళిత యువకుడు రాజశేఖర్ ను బీసీ సామాజిక వర్గానికి చెందిన కుల దురహంకారులు అత్యంత పాశవికంగా హత్య చేయడంపట్ల ఆదివారం కేశంపేట మండల కేంద్రంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. రాజశేఖర్ ను హతమార్చిన దుండగులను బహిరంగంగా ఉరితీయడం కుదరని పక్షంలో ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. యువతి కుటుంబ సభ్యుల నుంచి తమ కుటుంబానికి ముప్పు ఉందని షాద్ నగర్ పోలీసులకు సమాచారం ఇచ్చినప్పటికీ పోలీసులు నిరక్ష ్యంగా వ్యవహరించారనే ప్రచారం జరుగుతుందని, పోలీసులు సమయానికి స్పందించి ఉంటే ఓ నిండు ప్రాణం దక్కేదన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో అనుక్షణం వార్తల్లో నిలిచే రాజకీయ నాయకులు దళిత యువకుడి దారుణ హత్యపై నోరు మెదపకుండా మిన్నకుండిపోవడం సిగ్గుచేటన్నారు. ఆంధ్రాలో బస్సు ప్రమాదం జరిగితే సంతాపం తెలిపేందుకు పెకిలిన రాజకీయ నోరు నేడు మన కళ్ళ ముందు కదలాడుతున్న ఘోరాన్ని చూసి కూడా ఎందుకు మౌనవ్రతం వహిస్తుందని ప్రశ్నించారు. ఆధిపత్య సామాజిక వర్గానికి చెందిన వారివి మాత్రమే ప్రాణాలు కావని అనగారిన, అణచబడిన వర్గాల పేద ప్రజలవి సైతం ప్రాణాలేనని గుర్తించి హత్య చేసిన నిందితులను ఎన్కౌంటర్ చేసి తెలంగాణ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేస్తాం
సిఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నా కార్మిక వర్గ వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేస్తామని సీఐటియూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు.జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీఐటియూ జిల్లా 4వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర సర్కారు తీసుకవచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అనుసరిస్తున్నా విధానాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 29 కార్మిక చట్టాలు అమలులో ఉంటే వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకరావడం సరికాదన్నారు. నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులు శ్రమ దోపిడికి గురవుతున్నారని తెలిపారు. కార్మికులు చేసే పనికి కనీస వేతనం లభించకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నా దుర్మార్గమైన చర్యలుపై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్కీం వర్కర్లకు వెంటనే వేతనాలు పెంచాలన్నారు. మధ్యాహ్నా భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, సిఐటియూ ప్రతినిధులు కాముని గోపాలస్వామి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, ఎం.పద్మ, బండ్ల స్వామి, చొప్పరి రవికుమార్, తునికి మహేష్, ఇప్పకాల శోభ, మామిడాల కనకయ్య, అమ్ముల బాలనర్సయ్య, హమాలీ, భవన, ఆశ, అంగన్‌వాడీ, మధ్యాహ్నా భోజన తదితర యూనియన్ ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

సిద్దిపేట కీర్తిని ఢిల్లీకి చాటిచెప్పిన మహోన్నతమైన నాయకుడు స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్

సిద్దిపేట అర్బన్, నవంబరు 16,ప్రభాతవార్త : సిద్దిపేట కీర్తిని ఢిల్లీకి చాటిచెప్పిన మహోన్నతమైన నాయకుడు స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ అని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు)లు అన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆదివారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికి మరిచిపోలుని గొప్ప నాయకుడు మదన్‌మోహన్ అన్నారు. స్వర్గీయ మాజీ మంత్రి మదన్‌మోహన్ సిద్దిపేట ప్రాంతానికి చేసిన సేవలు మరవలేనివన్నారు.సిద్దిపేట ప్రాంతంలో ఆయన 30 వేలకు పైగా మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని వివరించారు. త్వరలోనే సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో మదన్‌మోహన్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ మదన్‌మోహన్ అడుగుజాడలో నడుచుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు సాకి అనంద్, ముద్దం లక్ష్మీ, గంప మహేందర్‌రావు, గంప వేణు, చాంద్‌మియా, కలీం, గయాజుద్దీన్, అర్షద్, ఇమ్రాన్ అలీ, వహబ్, రజనీ, సంతోషి,పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చటమే లక్ష్యం
(మొదటి పేజీ తరువాయి)

చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాల కలను నిజం చేస్తూ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోందన్నారు. లక్షలాది పేద కుటుంబాలకు ఆశ, ఆత్మ విశ్వాసంను, భద్రతను కల్పిస్తుందని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ కృషితో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పాటు గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలు కూడ చేపడుతున్నామని చైర్మన్ బి.నర్సింలుయాదవ్ అన్నారు. కేశవరం గ్రామానికి పైలట్ ప్రాజెక్టు కింద 101ఇందిరమ్మ ఇళ్లు మంజూరు వచ్చినట్లు, వీటిలో ఇప్పటికే 50ఇళ్ల వరకు నిర్మాణాలు ప్రారంభమై నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు కేశవరం గ్రామంలో 6 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి జరిగి గృహ ప్రవేశాలు జరిగినట్లు ఆయన తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంకు ప్రభుత్వం 5లక్షల రూపాయలు మంజూరు చేసి నిర్మాణ పనులను బట్టి దశల వారీగ రూపాయలు లబ్దిదారుని ఖాతాలో జమచేయటం జరుగుతుందని, కేశవరం గ్రామానికి పైలట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావటం గ్రామ పేదల అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు రామస్వామి, మల్లేశ్‌యాదవ్, ఎండి యూసుఫ్, స్థానిక నాయకులు మల్లేశ్‌యాదవ్, ఏలూరి కొమురయ్య, స్థానిక బిఆర్ఎస్ నాయకులు చిత్తారి, శ్రీనివాస్‌రెడ్డి, వీరస్వామి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రేవంత్ వచ్చాకే మా ఆశ నెరవేరింది
..ఇందిరమ్మ ఇంటి లబ్దిదారురాలు
చెన్నూరి లింగమ్మ

కేశవరం గ్రామంలో మాది నిరుపేద కుటుంబం అని, మాకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు వస్తుందని ఆశపడ్డామని, పదేళ్ల పాటు అధికారంలో ఉన్నా మాకు ఇళ్లు అందక నిరాశేమిగిలిందని, తీరా కాంగ్రెస్ ప్రభుత్వం

గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

..బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ..

కేశంపేట, నవంబరు 16, ప్రభాత వార్త : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీతోనే అధ్యమవుతుందని బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి ముల్తుంకర్ శివాజీ అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో వీధి దీపాలు లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎంపి పికె అరుణ దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆమె కేశంపేట గ్రామానికి రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన హైమస్ట్ లైట్‌లు మంజూరు చేసారు. అడిగిన వెంటనే గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ఎంపి డికె అరుణకు బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మల్తూంకర్ శివాజీ కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం

కేశంపేట, నవంబరు 16, ప్రభాత వార్త : కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామానికి చెందిన బోళ్లు మల్లమ్మ 55 గత ఆరునెలలనుండి అనారోగ్యం తో బాధపడుతూ ఆదివారం మృతి చెందింది. మల్లమ్మ మృతి చెందిన విషయాన్ని గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అన్నేమోని మల్లేష్ యాదవ్ కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆమె మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు మల్లేష్ యాదవ్ ద్వారా అందజేశారు. మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డికి, అందుకు సహకరించిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్‌కు మృతురాలు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లుగడ మల్లేష్ యాదవ్, అనేమోని జంగయ్య, హరికృష్ణ యాదయ్య, మంకల్ మల్లేష్, తదితరులు పాల్గొనారు.

యువకుడు అదృశ్యం

దుద్యాల్, నవంబరు 16, ప్రభాత వార్త : దుద్యాల్ గ్రామానికి చెందిన యువకుడు అదృశ్యం సంఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. ఎస్సై యాదగిరి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుద్యాల్ గ్రామానికి చెందిన కుమ్మరి శివప్ప, స్వప్న లు గ్రామంలోనే వారి కుల వృత్తిని కొనసాగిస్తుంటారు. ఇటీవలే ముగిసిన వినాయక చవితికి

మట్టి వినాయకుల ు తయారు చేశారు. ప్రతిసంవత్సరంలాగే వాటిని హైద్రాబాద్ లోనే ఓ వ్యాపారికి విక్రయించారు. వాటికి సంబంధించిన డబ్బులు తీసుకు వస్తానని చెప్పి ఈ నెల 9న ఇంట్లో కుటుం బ సభ్యులకు చెప్పి వెళ్లాడు. 10న వ్యాపారి దగ్గర తనకు రావాల్సిన మొత్తం ను తీసుకుని రెండు రోజులు హైద్రాబాద్‌లోనే గడిపాడు. మూడు రోజుల గడిచిన ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా దైవ దర్శనానికి తిరుపతికి వెళ్తున్నట్లు చెప్పాడు. గురువారం తిరుపతిలో దేవుడి దర్శనం అయింది. మరుసటి రోజు మహబుబ్‌నగర్ మీదుగా ఇంటికివస్తున్నట్లు కుటుంబ సభ్యులకు ఫోన్లోసందేశం పంపాడు. వస్తాడని భావించిన కుటుంబ సభ్యులకు నిరాశే మిగిలింది. ఫోన్ కలువకపోవడం, ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అందోళన చెంది ఆదివారం పోలీసుల ు ఆశ్రయించారు. భార్య స్వప్న ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, నవంబరు 16, ప్రభాత వార్త : పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

కడ్తాల్ మండల్ రావిచేడు గ్రామంలో బ్యాగరి రత్నమాల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశానికి ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు బ్యాగారి రాములు దంపతులకు కొత్త బట్టలు పెట్టడం జరిగింది. గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆమన్ గల్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ శ్రీమతి యాట గీత నర్సింహా ,జిల్లా అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి , ఆమన్ గల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, కడ్తాల్ మండల అధ్యక్షులు బిచ్య నాయక్



, సింగల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్, డాక్టర్ శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు బొప్పిడి రాఘవేందర్, కుమ్మరి యాదయ్య, మాజీ సర్పంచ్ వరకల జనార్దన్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్

ఘనంగా శ్రీ రుక్మిణీపాండురంగ స్వామి కల్యాణోత్సవాలు

స్వామివారికి పట్టువస్త్రసాలు సమర్పించిన మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 16, ప్రభాత వార్త: పోచారం మున్సిపల్ కొర్రెములలో శ్రీ రుక్మిణి పాండురంగస్వామి ఆలయ 40వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ పాల్గొని వార్డు కార్యాలయం నుండి పట్టువస్త్రాలు, తలంబ్రాల బియ్యం,పుస్తేమట్లేలు, పూజసామాగ్రితో పురవీధుల గుండా ఊరేగింపుతో వచ్చి స్వామివారికి సమర్పించారు. శ్రీ కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి ఉపాసకులు శ్రీవాసుదేవశర్మగారి ఆధ్వర్యంలో హోమం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తజనసముహం తరలిరాగా స్వామి వారి కల్యాణోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్‌లు ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, కవితాగౌడ్, స్థానిక నాయకులు చిలుకూరు సత్యనారాయణ, విశ్వనాథం, మహేంద్రాచారి, కందులరాజు, అమర్నాథ్ శ్రీనివాస్ రెడ్డి, నీరుడి శంకర్, శ్రీకాంత్,

కొర్రెముల గ్రామంలో జరిగిన శ్రీరుక్మిణీ పాండురంగస్వామి కల్యాణోత్స వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ తదితరులు

విశ్వేశ్వర్‌రెడ్డి, పల్లె అయోధ్య, శ్రీకాంత్, రాజు. వెంకటేశం, లక్ష్మీనారాయణ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులకు సులోచన, నర్సింగ్‌రావులు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

టిఫిన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి

కుల్కచర్ల,నవంబరు 16, ప్రభాత వార్త : యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మార్కెట్ కమిటి చైర్మన్ బిస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోనివిశాల్ టిపిన్ పెంటర్‌ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...యువత ప్రవేట్ రంగాల్లో అదివస్తున్న అవకాశాను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ,మరింతమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్,రాఘునాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారాలకు

మున్సిపాలిటీకి ఎలాంటి సంబంధం లేదు

మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్

మేడ్చల్, నవంబరు 16, ప్రభాత వార్త : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలతో ఇటీవల కాలంలో కొన్నిచోట్ల పత్రికలలో, సోషల్ మీడియాలో, స్థానిక వర్గాలలో ప్రచారంలోకి వచ్చిన వార్తల నేపథ్యంలో, ప్రజలు తప్పుదారి పట్టకుండా నిజమైన సమాచారం తెలుసుకోవడం అవసరమని మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న గేటెడ్ కమ్యూనిటీ నిర్మాణాలు, వాణిజ్య భవనాలు, విద్యాసంస్థల భవనాల అభివృద్ధిలో అధిక భాగం హెచ్ఎండిఎ నుండి చట్టబద్ధమైన అనుమతులు పొందిన తర్వాతనే నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కొన్ని ఫైళ్లు హెచ్ఎండిఎ నుండి మున్సిపాలిటీకి సమయానికి అందకుండా ఉండటం వల్ల అనుమతుల గురించి అపోహలు కలిగే పరిస్థితి ఏర్పడినప్పటికీ, ఇది పరిపాలనా భాగంలో జరిగే సాధారణ సాంకేతిక లోపం మాత్రమేని పేర్కొన్నారు. దీన్ని అక్రమ కార్యకలాపాలకు అన్వయించడం తప్పని,అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన కొన్ని భవనాలపై మున్సిపాలిటీ ఇప్పటికే చట్టం ప్రకారం మొదటి, రెండో నోటీసులు జారీ చేసిందని తెలిపారు. వారు స్పందించకపోవడంతో, ప్రస్తుతం స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని, తదనంతరం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ, హెచ్ఎండీఏ ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకునే ప్రక్రియ అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ ఎటువంటి రాజకీయ ఒత్తిడికి లోనవకుండా, పూర్తిగా నిబంధనల ప్రకారం మాత్రమే వ్యవహరిస్తోందని,కొంతమంది వ్యక్తులు, మధ్యవర్తులు, స్వలాభ ప్రయోజనాలు కలిగిన వర్గాలు మున్సిపల్ సిబ్బందిపై, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ పరువు తీసే ప్రయత్నం చేస్తున్నారని వివరించారు. ఈ ప్రచారం పూర్తిగా నిరాధారమైనదని, మున్సిపాలిటీ ఎటువంటి వ్యక్తిగత సంబంధాల ఆధారంగా, ఒత్తిడులపై నిర్ణయాలు తీసుకోదని, చట్టంలో ఉన్న విధానాల ప్రకారం మాత్రమే నిర్మాణాలకు అనుమతులు జారీ చేస్తుందని తెలిపారు. అనుమతులు లేని నిర్మాణాలకు నోటీసులు ఇస్తుందని,ఇదే సందర్భంలో, పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ అధికారికంగా రూ. 1,50,29,640ల రుసుము చెల్లించి భవన నిర్మాణ అనుమతి పొందిన సంస్థ అని స్పష్టంగా తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఆ సంస్థ నిర్మాణాలను అక్రమాలుగా చూపించడం వాస్తవానికి విరుద్ధమని,మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఏ నిర్మాణమైనా చట్టబద్ధంగా అనుమతులు ఉన్నంత వరకు మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు. అనుమతులు లేని నిర్మాణాలపై మాత్రం చట్టబద్ధంగా నోటీసులు జారీ చేసి, అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని, తప్పుడు ప్రచార వార్తలకు మున్సిపాలిటీకి సంబంధం లేదని, ప్రజలకు నిజమైన సమాచారం అందాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు.

సమాజంలో పాత్రికేయుల పాత్ర కీలకం

మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు

కుల్కచర్ల, నవంబరు 16, ప్రభాత వార్త : సమాజంలో పాత్రికేయులు అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నారని మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు అన్నారు. అదివారం మండల కేంద్రంలోని జాతీయ పత్రికా దినోత్సం పురస్కరించుకోని ఇటివల (టియూడబూ జె)ఐజెయూ యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా నియమితులైన సినియర్ రిపోర్టర్ శివకుమార్ గౌడ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎల్లంపల్లి గ్రామానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాక

షాద్‌నగర్, నవంబరు 16, ప్రభాత వార్త : దళిత యువకుడు హత్యను నిరసిస్తూ సోమవారం ఫరూఖ్ నగర్ మండలం ఎల్లంపల్లి గ్రామానికి సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ వస్తున్నట్లు సిపిఎం తాలూకా నాయకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడతారని దళిత గిరిజన సంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు మధ్యాహ్నం రెండు గంటలకు ఎల్లంపల్లి గ్రామానికి రావాలని కోరారు.

సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ

శతమానం భవతి..!

నందిగామ, నవంబరు 16, ప్రభాత వార్త : నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేపల్లె కుమార్ గౌడ్ కుమారుని వివాహం శంషాబాద్ మల్లికా గార్డెన్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులు ప్రణయ్ గౌడ్ ప్రణీత లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, నందిగామ మాజీ ఎంపీపీ ఎం ప్రియాంక శివ శంకర్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ మోడీ దర్శన్ , కొత్తూరు మాజీ సర్పంచ్ జె. సుదర్శన్ గౌడ్, నేతలు జిల్లెల్ల జనార్దన్ రెడ్డి, కడంపల్లి సదానంద్, పసుల బుచ్చయ్య, పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

వధు వరులను ఆశీర్వదిస్తున్న షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. తదితరులు.

భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి 28న వార్షికోత్సవ వేడుకలు

108మంది పుణ్య దంపతులచే సామూహిక యజ్ఞాలు

..భగవంతుని సేవలో తరలించిన భక్తులు ..నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని స్మరించాలి

..మళయాళ స్వామి ఆశ్రమ పీఠాధిపతులు శ్రీదయానందగిరి స్వాములు

కొడంగల్,నవంబరు 16, ప్రభాత వార్త : ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి 28వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మళయాళ స్వామి ఆశ్రమ పీఠాధిపతులు,షాద్‌నగర్ శ్రీదయానందగిరి స్వామిల అద్వర్యంలో 108 మంది దంపతులచే సామూహిక యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం,స్త్రీ సూక్తం,పురుష సూక్తం,శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం చేశారు. అనంతరం లక్ష్మీనారాయణ యజ్ఞం వేద మంత్రాలు పఠిస్తుండగా దంపతులు యజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని స్మరించాలని,దైవ కార్యాల నిర్వహణతోనే మానవ జన్మకు సార్థకత లభిస్తుందని అన్నారు. ఇలాంటి యజ్ఞాలు నిర్వహించడం వల్ల పరిసర ప్రాంతాలు వాతావరణ కాలుష్య నివారణకు తోడ్పడుతుందని అన్నారు. భక్తిశ్రద్ధలతో యజ్ఞం నిర్వహించడంతో భక్తులు తరించారు. ఈ సందర్భంగా శ్రీదయానందగిరి స్వామిఎ కేఎస్‌వీ ఫంక్షన్‌హాలలు యజమాని మురారి వశిష్టను ,అన్నప్రసాద దాత నందారం మధులకు శాలువాలు కప్పుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక ధార్మిక సేవా సమితి వ్యవస్థాపకులు,అధ్యక్షులు డాక్టర్ హీరాలాల్,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్,సమితి సభ్యులు నారాయణ,బాకారం మల్లయ్య, బాల్‌రాజ్, తుకారాం,పాండురంగయ్య,లాలప్ప,రామానంద్,కె.అనంతయ్య,శ్యాంసుందర్, కృష్ణ,వెంకటయ్య,బాకారం సాయిలు,బత్తుల మొగులయ్య,భక్తులు నందారం మధు,లక్ష్మీనారాయణగుప్త,మురారి వశిష్ట తదితరులు పాల్గొన్నారు.

యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

మాట్లాడుతున్న పీఠాధిపతులు

.నగరంలో బిసి రిజర్వేషన్ల కోసం నిర్వహించిన రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో బిసి నేతలతో పాల్గొన్న బిసి కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ దృశ్యం

రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో

బిల్లు పెట్టే వరకు పోరాటాలు

..రాష్ట్ర బిసి కార్మిక సంక్షేమ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ ..బిసి రిజర్వేషన్ల కోసం నగరంలో జరిగిన రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమం ..పాల్గొన్న బిసి సంఘాల నాయకులు

శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాత వార్త : బిసిలకు 42శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో బిల్లు పెట్టే వరకు బిసిల పోరాటాలు కొనసాగాలని బిసి కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ అన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం నగరంలో జరిగిన రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండల కేంద్రం నుంచి నగరంలో బషీర్‌బాగ్ చౌరస్తా నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బిసి జేఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపు మేరకు దీనిలో చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల నుంచి బిసి నేతలు పాల్గొన్నారు. దీనిలో వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ బిసిలు అందరు అనుకుంటే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిచిన నవీన్‌యాదవ్ (కాంగ్రెస్)ను బిసిలు అందరు కలిసి విజయాన్ని అందించారని బిసిల మద్దతు ఇలానే ఉంటే బిసిలు అందరు ఏకమైతే రాష్ట్ర వ్యాప్తంగా బిసిలు విజయం సాధించనున్నట్లు తెలిపారు. బీహార్‌లోనూ బిసిలు అందరు ఐక్యంగా ఉండి బిజెపిని గెలిపించారని అన్నారు. ఇకనైనా బిసిలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చేలా పార్లమెంట్‌లో బిల్లు పెట్టే విధంగా ఎంపిలు పోరాటం చేయాలని ఆయన కోరారు. పార్లమెంట్‌లో బిల్లు పెట్టే వరకు బిసిలు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ రమేశ్‌గౌడ్ అన్నారు. దీనిలో పలువురు బిసి నాయకులు పాల్గొన్నారు.

గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి 22న ఛలో హైదరాబాద్

శామీర్‌పేట, నవంబరు 16, ప్రభాతవార్త: తెలంగాణ గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమం జరుగుతుందని, బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గీత పనివారల రాష్ట్ర సదస్సు జరుగుతుందని అందరు పాల్గొని విజయవంతం చేయాలని గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ కోరారు. ఈ సందర్భంగ ఆయన శామీర్‌పేటలో మాట్లాడుతూ రాష్ట్ర గీత పనివారల సంఘం అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన రాష్ట్ర సదస్సు జరుగుతుందని అన్నారు. దీనిలో గీతవృత్తిదారులు, గీతపనివారలు, బిసి రాష్ట్ర నాయకులు, పార్టీలకు అతీతంగ అందరు పాల్గొనటం జరుగుతుందన్నారు. గీత వృత్తిదారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లటానికి పరిష్కారం కోసం పలు నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందన్నారు. సుమారు 13కోట్ల రూపాయలు గీతపనివారల కుటుంబాలకు చెల్లించాల్సిన ఎక్స్‌గ్రేషియా బకాయిలు ఉన్నట్లు వెంటనే విడుదల చేయాలని కోరటం జరుగుతుందన్నారు. ఎక్స్‌గ్రేషియాను రూ.10లక్షలకు పెంచాలని, గాయాలు అయిన వారికి ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను రూ.2లక్షలకు పెంచాలని, గీతవృత్తిదారులకు ఇచ్చే పెన్షను రూ.5వేలకు పెంచాలని పలు అంశాలపై ఈ సదస్సులో నిర్ణయం తీసుకుని ప్రభుత్వానికి నివేధిక అందజేయనున్నట్లు ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ తెలిపారు. నగరంలో 22న జరిగే ఈ సదస్సుకు గీతవృత్తిదారులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గీత వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ఛలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్, సమన్వయ కార్యదర్శి బి.నాగభూషణం, తదితరుల దృశ్యం

వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న బిసా బాలరాజ్

బాలరాజ్‌ను దీవించిన ఆశ్రమ వృద్ధులు

నందిగామ, నవంబరు 16, ప్రభాత వార్త : ప్రార్థించే పెదవుల కన్నా.. సహాయం చేసే చేతులే మిన్న అంటారు. దేశం మనకేమిచ్చింది.. నీ వంతు జాతికి మనమేమిచ్చామనేది ముఖ్యం. అని భావించిన నందిగామ అంబేద్కర్ కాలనీకి చెందిన బిసా బాలరాజ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం నందిగామ శివారులో ఉన్న అనాథ వృద్ధుల ఆశ్రమంలో వారికి అన్న ప్రస్నాద, పండ్లు ,ఫలాలు ఇచ్చి ఆశీర్వాదం తీసుకున్నారు. మానవసేవయే మాధవ సేవగా ఎంచుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాల్ రాజును ఆశ్రమ వృద్ధులు, ఆశ్రమం నిర్వాహకులు, ప్రత్యేక ప్రార్థనలు చేసి నూరేళ్లు వర్ధిల్లమని దీవిస్తూ ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో బీస నర్సింగ్ రావు, పబ్బతి నర్సింగ్,పండు, సంజీవ, ఉమ్మెన్ తల సందీప్, బిసా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అనాథ ఆశ్రమంలో వృద్ధులకు భోజన సదుపాయం కల్పించిన బాలరాజ్

బి అలెర్ట్ ..ప్రమాదాల స్పాట్..!

వేగనియంత్రణ బోర్డ్‌లు ఏర్పాటు చేయండి

నందిగామ, నవంబరు 16, ప్రభాత వార్త : ప్రయాణ మంటేనే ప్రాణ సంకటంగా మారిన పాత జాతీయ రహదారి నూజివీడు పరిశ్రమ ముందు ఉన్న యు టర్న్ డివైడర్ ప్రమాదాల స్పాట్ గా తయారైంది. పరిశ్రమలకు ముఖ్య కూడలిగా ఉన్న ఈ ప్రాంతం నిత్యం వచ్చీ పోయే వాహనదారులు యు టర్న్ చేసుకోవాలంటే ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పలుమార్లు ఈ స్పాట్ వద్ద ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. ప్రమాదాలు జరగకముందే సంబంధిత శాఖ అధికారులు వేగ నియంత్రణ బోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

నూజివీడు సీడు పరిశ్రమ ముందు యూటర్న్ వద్ద నిలిచిన వాహనాలు.

ఉత్సాహంగా వనభోజనాలు

మేడ్చల్, నవంబర్ 16. ప్రభాతవార్త : గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని మల్లన్న దేవాలయ ఆవరణలో గౌరీ సేవా సంఘం, తెలంగాణ రాష్ట్ర నూకాంబిక ఉత్సవ కమిటి ఆధ్వర్యములో వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న పిల్లల ఆటపాటలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, బతుకమ్మ, కోలాటం ఆటలు చేపట్టారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన వారికీ బహుమతులు అందజేశారు. స్థానికులతో కలిసి వజభోజనాలు చేసి చివరగా స్థానిక పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో రైల్వే శాఖ డీజీ అరోమా సింగ్ తకూర్, ప్రిన్సిపల్ నిర్మల రాజారామ్, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్, యదవ సంఘం అధ్యక్షులు రాము యాదవ్, హరి కృష్ణ, జగ్గ రావు, జూబ్లిహిల్స్ అధ్యక్షులు సతీష్, కిష్ కుమార్ ప్రోగ్రాం ఆర్గనైజర్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న వనభోజన నిర్వహకులు